# నయా కోడూరు...



# నయా దందా...


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 04 అక్టోబర్ 2024 : పేజీలు 8


## పేదల పేరుతో పెద్దల దోపిడి ...పట్టాలు ఒకరివి పెత్తనాలు మరొకరివి

### కొత్త కోడూరులో కనిపించని లబ్ధిదారులు

### బడా నాయకుల చేతిలో బందీ అయిన ప్రభుత్వ స్థలాలు




**పేదల కోసం ప్రభుత్వం కేటాయించే స్థలాలను కూడా పెద్దలు ఎంతో చాకచక్యంగా తమ ఆధీనంలో ఉంచుకొని పేరు ఒకరిది పెత్తనం మరొకరిదిగా నయా కోడూరులో నయా దంధా కొనసాగిస్తున్నారు. కోడూరుకి అనుకునే ఉన్న కొత్త కోడూరులో పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. అయితే ప్రస్తుతం ఆ కొత్త కోడూరులో ఉన్న ఇళ్లను చూస్తే ఇది పేదలకు ఇచ్చిన కాలనీనా లేక కోటీశ్వరులు ఉండే నగరమా అని అనుమానాలు కలగకమానదు. మరి పేదల కోసం ఇచ్చిన కొత్త కోడూరు లోని స్థలాలు పెద్దల చేతుల్లోకి ఎలా వెళ్లాయో అధికారులకి నాయకులకే తెలియాలి.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ రైల్వే కోడూరు ఈ పేరు చెబితే ఉద్యానవన పంటలకు పెట్టింది పేరు. అలాగే ప్రభుత్వ భూములను కాజేయడంలో కూడా అంతే పేరు ఉంది. ఇక్కడ ప్రభుత్వ భూములు, స్థలాలు అంటే ఇక్కడి కొందరి నాయకులకు, కబ్జాదారులకి భలే ఇష్టం. ప్రభుత్వ భూములు స్థలాలు కనిపిస్తే చాలు అవి తమ కోసమే ఉన్నాయనేలా తిమ్మిని బమ్మిని చేస్తూ అడ్డగోలుగా దోచుకోవడం ఇక్కడి కొందరు దినచర్య. ఇలాంటి తతంగమే కోడూరుకి ఆనుకొని ఉన్న కొత్త కోడూరులో చోటు చేసుకుందని జోరుగా ఆరోపణలు వస్తున్నాయి. అవి ఎంతలా అంటే కొందరు నాయకులు పేదలకు ఇచ్చిన స్థలాలను ఆసరా చేసుకుని ఏకంగా రియల్ ఎస్టేట్ ల ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన వారికి భారీ ధరలకు అమ్ముకుని, పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను కూడా తమ గుప్పెట్లో పెట్టుకున్నంతగా. కొత్తకోడూరులో చాలామంది నాయకులు వాటాలు వేసుకుని మరి తమకి ఎన్ని ప్లాట్లు, నీకిన్ని ప్లాట్లు అంటూ స్వాహా చేయడం, పేదల పేరుతో పట్టారు తయారు చేసుకుని అమ్మేసుకుని భారీగా వెనకేసు కున్నారని కోడూరు ప్రజలు కోడైకుస్తున్నారు. ప్రస్తుతం కొత్త కోడూరును చూస్తే మాత్రం మనం రైల్వేకోడూరు ప్రాంతంలో ఉందామా లేక హైదరాబాదులోని జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ 7లో

## కుమ్మర మాన్యం స్వాహా



### ఓ సూట్ కేసు కంపెనీకి రాసిచ్చిన ఏపీఐఐసీ జోనల్ మేనేజర్

### 14 ఏళ్లకు వెలుగు చూసిన భాగోతం

### ఇప్పుడు మాన్యం విలువ రూ.10 కోట్లు




రాజంపేట శివారు ప్రాంతంలోని ఓ విద్యా సంస్థల యజమాని రూ.10 కోట్ల విలువైన కుమ్మర మాన్యాన్ని కనీవినీ ఎరుగని రీతిలో స్వాహా చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. రాజంపేట మండలం మన్నూరు రెవెన్యూ గ్రామంలోని 47/2 సర్వే నెంబర్లో 2.35 ఎకరాల కుమ్మర మాన్యం(తాళ్లపాక రోడ్డులో ఉన్న శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన) ఉండేది. దానిని కుమ్మర సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి 2005 మే 18వ తేదీ ఇద్దరి పేరిట రిజిస్ట్రేషన్ చేసిచ్చాడు. ఆ తర్వాత 2006 నవంబర్ 15న ఆ ఇద్దరిలో ఒకరు తన వాటాగా వచ్చిన 1.17 ఎకరాలను మరొకరికి రిజిస్ట్రేషన్ చేసిచ్చారు. ఆ తర్వాత 2010 జనవరిలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఓ మల్టీ పాలీ ఇంజినీరింగ్ వర్క్స్ ప్రొప్రయిటరుకు (ఆయనే విద్యాసంస్థల యజమాని) మొత్తం 2.35 ఎకరాలనూ రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈసీలో ఈ వివరాలన్నీ వస్తున్నాయి. అయితే ఆన్ లైన్ అడంగలులో మాత్రం ఈ భూమి ప్రభుత్వ భూమి(ఏ.డబ్ల్యు.) అని చూపుతోంది. రిజిస్ట్రేషన్ ప్రకారం చూస్తే 2005, 2006 డాక్యుమెంట్లలో హక్కుదారులైన వారు విక్రయించకుండా ఆ భూమి ఏపీఐఐసీకి ఎలా వచ్చింది? ఎలా వచ్చిందో చూపకుండా రాసుకున్న డాక్యుమెంటును సబ్ రిజిస్ట్రార్ ఎలా రిజిస్ట్రేషన్ చేశారు? అక్కడ ఇప్పటికీ ఒక రేకులు షెడ్డు కూడా లేదు, అలాంటప్పుడు ఓ ఫ్యాక్టరీ ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ చేయించాల్సిన అవసరం ఏపీఐఐసీకి ఏమొచ్చింది?. ఎలాంటి జీవో లేకుండా కుమ్మర మాన్యం ఏ.డబ్ల్యు. భూమిగా ఎలా మారింది? అనే ప్రశ్నలు తలెత్తు తున్నాయి.

**ఆ డాక్యుమెంట్లో ఏయే పేపర్లున్నాయి**

ఏపీఐఐసీ రాసిచ్చిన డాక్యుమెంట్ నెంబర్ 201/2010. మొత్తం 9 పేజీలు. మొదటి పేజీ ఎవరు ఎవరికి అమ్ముతున్నారో ఉంది. రెండో పేజీలో డాక్యుమెంట్ నెంబర్, సంతకాలు, సీళ్లు ఉన్నాయి. మూడు, నాలుగు, ఐదు పేజీల్లో విస్తీర్ణం, హద్దులు, ఖరీదు, పరిశ్రమ, ఒప్పందాలు, నిబంధనలు, సాక్షి సంతకాలు తదితర సమాచారం ఉంది. ఆరో పేజీలో భూమి కొలతలు 7లో

## అక్రమ మైనింగ్ వ్యాపారం చేసింది వైయస్ ఫ్యామిలీనే

### ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీటెక్ రవి



పులివెందుల, మేజర్ న్యూస్ : అక్రమ మైనింగ్ గురించి నిన్న రోజు ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యనాలను తీవ్రంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఖండించారు. ఈ కార్యక్రమా ల్లో భాగంగా గురువారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీటెక్ రవి మాట్లాడుతూ అక్రమ మైనింగ్ వ్యాపారం చేసింది మీ ఫ్యామిలినే గత 40 ఏళ్లుగా అక్రమ మైనింగ్ వ్యాపారం మీ కనుసన్నల్లోనే జరిగింది. మైనింగ్ వ్యాపారంలో వైస్ మధు,వేల్పుల రాము మీ అనుచరులకు వాటాలు ఇచ్చి అక్రమంగా మైనింగ్ చేసింది మీ ఫ్యామిలీనే. వేముల మండలంలో కొత్తపల్లె గ్రామంలో జరిగిన ఒక వివాహేతర సంబంధ హత్య కూడా మా ప్రభుత్వం 2 లో

### వేర్వేరు చోట్ల పిడుగు పాటుతో

## ముగ్గురు మృతి

### మృతుల్లో తల్లీ, కొడుకు







పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు వద్ద పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే పెండ్లిమర్రి మండలంలో గేదెలు మేపేందుకు పొలాల్లోకి వెళ్లిన తల్లి కొడుకు, మరొకరు మృతి చెందారు. మృతి చెందిన వారిలో సంగిరెడ్డి శివపార్వతి (30), సంగిరెడ్డి తేజేశ్వర్ రెడ్డి (10), తుమ్మలూరు పాపాగ్ని నదిలో టాక్టర్‌లో ఉండగా పిడుగుపాటుకు గురైన మారుతి ప్రసాద్ రెడ్డి (30) మృతి చెందారు. మారుతి ప్రసాద్ రెడ్డి ట్రాక్టర్ డ్రైవర్ పగడాలపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్రాక్టర్ వద్ద ఉన్న మరో వ్యక్తి పిడుగు షాక్ కు గురై స్పృహ కోల్పోయిన పగడాలపల్లికి చెందిన కె నరేష్ కుమార్ రెడ్డి (25) గుర్తించారు. వెంటనే 108లో కడప రిమ్స్‌కు తరలించిన స్థానిక అధికారులు. పిడుగుపాటుకు గురైన దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా ఒకరు స్పృహ కోల్పోయారు. పోలీసులు, పోలీసు రెవెన్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

## రూ.30 లక్షల ప్రమాద బీమా చెక్కును అందచేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కమలాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ జులై 6న రామాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూమ్ గార్డు పి.ఆంజనేయులు నాయక్ (హెచ్.జి 2083) కుటుంబానికి రూ. 30,00,000 ప్రమాద బీమా మొత్తాన్ని చెక్కు రూపంలో ఎస్.పి హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డు తల్లి గారైన పి.ధార్మికి గురువారం అంద చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి హెూమ్ గార్డు కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే హెూమ్ గార్డు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా మహెూత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో శ్రీ దేవి నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ ఫిట్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బావి వద్ద నుంచి తీసుకొచ్చిన కలశ బిందె తీర్థములను పూర్వపు మఠాధిపతి ప్రథమ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు గురువారం సచివాలయం శానిటరీ సెక్రటరీలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంల భాగంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణము నందు పారిశుధ్యం పై సెక్రటరీ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.తడి చెత్త పొడి చెత్త సేకరణ,ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధం ప్రత్యేక డ్రైవ్ చేయడం,భూగర్భ డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై పారకుండా చూసుకోవడం మొదలగు వాటిని చూసుకోవాలన్నారు.ముఖ్యంగా శానిటరీ సెక్రటరీ లు యూనిఫాం ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మునికుమార్ డి. ఈ.చిదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.8 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

అవుతాయన్నారు. ఇప్పటి వరకు 5 విడతల్లో రూ. 7.4 కోట్ల విలువైన 4068 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని వివరించారు. సాంకేతిక నిపుణుల సూచనలు, సైబర్ మోసాల నుండి రక్షణ కోసం, అపరిచిత వీడియో కాల్స్ లేదా ఫిషింగ్ కాల్స్, ఇమెయిల్స్‌కు ప్రతిస్పందించకూడదన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని, పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా ఫోన్లను బ్లాకింగ్, డేటా ప్రొటెక్షన్, సెక్యూరిటీ ఫీచర్లు వినియోగించి, సురక్షితంగా రికవరీ చేయబడుతుందన్నారు. మొబైల్ మిస్సింగ్, దొంగతనం జరిగినప్పుడు బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలన్నారు. సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాల న్నారు. 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలని, పోర్టల్ ద్వారా ఫిర్యాదు రైజ్ చేయాలన్నారు. ఫోన్ బిల్లు, సెల్ ఫోన్ బాక్స్ సరిగా పరిశీలించాలన్నారు. అపరిచితుల నుండి ఫోన్లు కొనుగోలు చేయడం ద్వారా సైబర్ లాజిస్టికల్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కడప సైబర్ క్రైమ్ సీఐ మధు మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, మొబైల్ ఫోన్ల రికవరీకి సంబంధించిన డిజిటల్ ఫోరెన్సిక్స్ ఆధారిత నిఘా పద్ధతులు ప్రయోగించబడ్డాయి. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ, ఈ రికవరీ ఆపరేషన్ లో ముఖ్యంగా పనిచేసిన సిబ్బందికి పురస్కార పత్రాలు అందజేశారు. మీ మొబైల్ పోయిన, దొంగతనం అయితే వెంటనే వాట్సాప్ 9392941541 సైబర్ క్రైమ్ మోసాలకు గురిఅయితే వెంటనే 1930 దయల్ చేయాలని ఎస్పీ కోరారు.

## అక్రమ మైనింగ్ వ్యాపారం చేసింది వైయస్ ఫ్యామిలీనే

(మొదటి పేజీ తరువాయి)

మీద నెపం వెయ్యడం మంచి పద్ధతి కాదు.గత ప్రభుత్వంలో నాగమ్మ అనే ఎస్సి మహిళను,అంబకపల్లె గ్రామానికి చెందిన బీసీ నాయకుడు నగారాజుని దిద్దేకుంటా గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పరమేశ్వర రెడ్డిని హత్యలు చేసింది మీ ప్రభుత్వమే కదా, డైనమేట్లతో కుటుంబాలను ఛిద్రం చేసింది మీ ఫ్యామిలీనే.గతంలో మా టీడీపీ నాయకుడు పార్నపల్లె ధనుంజయ నాయుడు తండ్రి సూర్యనారాయణ ఇంటిని డైనమైట్ పెట్టి వాళ్ళ కుటుంబాన్ని ఛిద్రం చేసిన ఘనత మీ ఫ్యామిలీదే అవినాష్. మా ప్రభుత్వం ఎక్కడ ఇల్లిగల్ గా అక్రమ మైనింగ్ వ్యాపారం చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక మట్కాను పులివెందుల నియోజకవర్గంలో కుకటివేళ్ళతో పేకలించడం జరిగింది. అంతరాష్ట్ర ముఠా దొంగతనాలు కూడా టీడీపీ వాళ్ళే చేశారు అనడం కరెక్ట్ కాదు, పులివెందుల మున్సిపాలిటీలో సీసీ కెమెరాలు పని చేయకుండా ఇష్టానుసారంగా చేసింది మీరు చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అవినాష్.వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే ఇంతే ఘాటుగా స్పందించాల్సి వస్తుందని హితువు పలికారు.

## పూజా కార్యక్రమాన్ని సమర్పించిన పోతిరెడ్డి కృష్ణమ్మ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన మాజీ ఆంధ్ర ప్రదేశ్ మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షురాలు పోతిరెడ్డి కృష్ణమ్మ స్వామివారికి మొదటి పూజ కార్యక్రమాన్ని సమర్పించడం జరిగింది. ప్రతి సంవత్సరం వారి కుటుంబం నుండి సంప్రదాయబద్ధంగా స్వామి వారికి సమర్పించడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేశాయ్ శారదమ్మ, డాక్టర్ మార్కారెడ్డి, చైతన్య రెడ్డి, సీత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఫారెస్టు అధికారి పి.వి. సందీప్ ఆదేశాల మేరకు వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా వనిపెంట రేంజ్ పరిధిలోని గంగాయపల్లె, కరుణగిరి గ్రామాల్లో వన్య ప్రాణుల ప్రాముఖ్యత గూర్చి, అడవుల పరిరక్షణ గూర్చి కళాజాతత ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రానికి డిప్యూటి ఆర్.ఓ. ఎస్. అన్వర్ హుస్సేన్, ఎఫ్‌బిఓ బి. సురేఖ, ఎఫ్‌బిఓ సిఆర్‌ఎఫ్ లింగారెడ్డి, ఎఫ్‌బిఓ కె. రామ్మోన్, ఎఫ్‌బిఓ ఇ. సరేంద్ర, ఎఫ్‌బిఓ సి.వి. రామయ్య, ఎఫ్‌బిఓ గంగాధర్, ఎబిఓలు పాల్గొన్నారు.

## డెంగీ జ్వరాలు ప్రమాదకరం ముందు జాగ్రత్తలు అవసరం : డాక్టర్ కరిష్మా



ముద్దనూరు, మేజర్‌న్యూస్: డెంగీ జ్వరాలు ప్రమాదకరమైన వని, వీటిని నిర్లక్ష్యం చేయవద్దని, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ వైద్యురాలు కరిష్మా తెలిపారు. ఇటీవల ముద్దనూరు పట్టణంలో ముగ్గురికి డెంగ్యూ జ్వర లక్షణాలు ఉండిన విషయం తెలిసిందే అన్నారు. వీరికి ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్ష చేయగా డెంగ్యూ జ్వర లక్షణాలు కనిపించడం జరిగిందన్నారు. వీరిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తీసుకుపోవాలని సూచించడం జరిగింది అన్నారు. ప్రజలు డెంగీ జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డెంగి జ్వరాలు ప్రమాదకరమైన వని, కొన్నిసార్లు ప్రాణాంతకరమైనవి కూడా అని, వీటిని నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. ముద్దనూరు ఎల్‌ఎం కాంపౌండ్ లో ఈ డెంగ్యూ జర లక్షణాలు కనిపించిన కారణంగా ఆ పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. డెంగ్యూ జ్వరాలకు కారణమైన దోమలు మంచినీటి పైనే ఉంటాయని అందుకే ఆ కాలనీలో డెంగి జ్వర దోమలు నివారణకు ప్రత్యేక చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. నీటి తొట్లు, రుబ్బుడు రోలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటి పైన ఇవి వృద్ధి అవుతాయని అలాంటి చోట్ల వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలను తీసుకునేటట్లు ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగిందన్నారు.ఆ ప్రదేశాలలో దోమ లార్వా లు, ఉన్నట్లయితే వాటిని గుర్తించి నివారించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డెంగి జ్వరాలను ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించడం జరిగింది.

## మాతమ్మ దేవత గుడి వార్షికోత్సవ వేడుకలు



తొండూరు, మేజర్‌న్యూస్ : మాతమ్మ దేవత గుడి వార్షికోత్సవ సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంల భాగంగా తొండూరులోని ఎస్సీ కాలనీ నందు మాతమ్మ దేవత గుడి నిర్మించి మూడు సంవత్సరాలు అయినా సందర్భంగా ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ అడిగిన వెంటనే తాళ్లపల్లి ఉదయ భాస్కర్ రెడ్డి దేవతకు పూజార్లచే అర్చన చేపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది. తదనంతరం కోలాటం బృందం చే అద్భుత ప్రదర్శన చేపించి గురువు గారిని సత్కరించడమైనది పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమం నందు గ్రామ ప్రజలు పాల్గొని ఆనందోత్సాహాలతో ఉప్పొంగి పోవడం అయినది,

# ఎంపీ మిథున్ రెడ్డిని అడ్డుకున్న తెలుగు తమ్ముళ్లు



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథి గా గురువారం హాజరు అవ్వటాని వస్తున్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కి తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో నిరసన సెగ తగిలింది. మిథున్ రెడ్డి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న తెలుగుతమ్ముళ్లు మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని గో బ్యాక్ మిథున్ రెడ్డి, రాజంపేట ద్రోహి మిథున్ రెడ్డి అంటూ ..నినాదాలతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం నిరసన చేపట్టారు. ఈ విషయాన్నీ ముందే గ్రహించిన ఎంపీ మున్సిపల్ కార్యాలయానికి రాకుండా వెను తిరిగిన వైనం రాజంపేటలో చోటు చేసుకుంది . ఈ కార్యాక్రమంలో కస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మైనారిటీ సెల్ అధ్యక్షులు మన్నూరు పీరు సాహెబ్, గుణకల చిన్న డీలర్ల సంగం అధ్యక్షుడు సుధీర్ ఉపసర్పంచ్ నరసింహులు, సతీష్, పత్తిపాటి రవి సాంబశివయ్య, జయసింహ రాజు, ఎన్టీఆర్ కేశవ, శివ, బాలాజీ, శేఖర్ ఆచారి, అంజిబాబు, ఊటుకూరు సుబ్బారాయుడు, పెంచలయ్య, ఎన్టీఆర్ కాలనీ దుర్గ, తెలుగుదేశం, సర్పంచ్ మహేష్ శంకర నాయకులూ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గనడం జరిగింది.

# ఫినో పేమెంట్ బ్యాంకును ప్రారంభించిన మంత్రి




రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం, సుండుపల్లె రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫినో పేమెంట్ బ్యాంకును గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫీనో పేమెంట్ బ్యాంకు వారు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి దినదినాభివృద్ధి చెందాలన్నారు. రాయచోటి పట్టణంలో అర్హులైన వారందరికీ విరివిగా రుణాలు ఇచ్చి ఖాతాదారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫినో బ్యాంకు మేనేజర్ సిబ్బంది మంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## హలో మాల చలో రాయచోటి పోస్టర్ ఆవిష్కరణ



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట మండలం పోలి మాలపల్లి, సీతారామపురం మాలపల్లిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోస్టర్ కరపత్రికను గురువారం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయచోటిలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభ తొలిసారిగా అన్నమయ్య జిల్లాల్లో చేపడుతున్నామన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పరిధిలోని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనల మేర వ్యవహరించాలని, నిబంధనలను అతిక్ర మిస్తే కఠిన చర్యలు తప్పవని డిఐఓ పిసిపిఎన్డిటి యాక్ట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉష్కశ్రీ తెలియజేశారు. గురువారం రాజంపేటలో స్కానింగ్ సెంటర్ నిర్వా హకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె డిఈఎంఓ దేవ శిరోమణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సానే శేఖర్ తో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి స్కానింగ్ సెంటర్ వ్యవహరించాలని, స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించ కూడదని, నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు పరీక్షలు చేయించుకున్న వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, అలాగే స్కానింగ్ సంబంధించి ధరల పట్టికలను కూడా ఏర్పాటు చేయాలని, ఫామ్ ఎఫ్ను తప్పనిసరిగా అందించాలని, ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేసుకుంటూ పారదర్శకంగా వ్యవహరించాలని వారు సూచించారు. ప్రతి ప్రభుత్వం నిబంధనలను తప్పని సరిగా పాటిస్తే ఇబ్బందులు ఉండవని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే మాత్రం స్కానింగ్ సెంటర్లపై చర్యలు తప్పవని వారు తెలియజేసారు.

# బాలా త్రిపుర సుందరి దేవిగా విజయ దుర్గ అమ్మవారు

### ప్రారంభమైన దసరా వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండలం లోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సాయి నగర్ గ్రామంలో బద్రావతి భావనారాయణ స్వామి ఆలయం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయ దుర్గ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ దాత శ్రీ పుత్తా రామభద్రయ్య, కుమారులు పుత్తా నాగభూషణం పుత్తా బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషే కాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పుత్తా బాబు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులందరికి అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది ఆరవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిమన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొడిచర్ల శ్రీనివాసులు, శివ రామకృష్ణ, పూజారి అమ ర్నాథ్ శర్మ, పుత్తా సుధాకర్, పుత్తా విజయ్, వీరాంజనేయులు, శ్రీరామ్ శ్రీని వాసులు, యూత్కమిటీ స్థానిక భక్తులు పాల్గొని తీంర్థప్రసాదాలు స్వీకరించారు.

## టివిఎస్ ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయుక్తం

**- రెండు కొత్త మోడల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని పుంగనూరురోడ్డు నందు గల టీవీఎస్ షోరూంలో నూతనంగా ఆవిష్కరించిన ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు. కాగా షోరూం నిర్వాహకులు సంగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజ స్థాపనకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడతాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కాలుష్యం పెరిగి అనేక రకాల జబ్బులు వ్యాపిస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకంతో కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు. షోరూంకు వచ్చే కస్టమర్లకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కాగా తొలుత షోరూం నిర్వాహకులు సంగం శ్రీని వాసులు, సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంగం హరి, రాజేష్, కూటమి నేతలు నాదెళ్ల విద్యాసాగర్,శ్రీరామ రామాంజనేయులు, శివ, బాలుస్వామి,నవీన్ చౌదరి, దారం అనిత, నాగార్జునబాబు, ఎస్.ఏ.మస్తాన్, చంద్రశేఖర్, మహర్షి, రామిశెట్టికృష్ణ (కమలామద్రి), మహమ్మద్ ఖాన్, కత్తి లక్షన్న, ఆర్కే శీనా, షోరూం సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్"

### నియోజకవర్గంలో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

### మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్భర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రి చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అప్పటి కప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సన్ యోగ్ -2024లో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు తిరుపతి ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటి) వారు నిర్వహించిన సన్ యోగ్ -2024 పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు. ఇందులో వంద మీటర్ల పోటీలలో వై.వెంకటయ్య బంగారు పథకం,లాంగ్ జంప్ పోటీలో కాంస్య పథకం, హెచ్.నరేంద్ర డిస్క్ త్రోలో మూడవ బహుమతి, బి.ఆమోస్,కే.హేమంత్ కుమార్ రావు,ఎస్.అబ్దుల్ మూకీత్,కే.దిలీప్ కుమార్ మరియు ఏ.చందులు బాడ్మింటనులో రన్నర్గా నిలిచారనన్నారు. ఈ పోటీ లలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా దసరా ముందస్తు వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం నలంద పాఠశాలలో గురువారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అటవీ క్షేత్ర అధికారి కళావతి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించడం అభినందియమని తెలియజేశారు విద్యార్థులు నిర్వహించినటువంటి సాంస్కృతిక మరియు నాటక ప్రదేశంలో చాలా సంప్రదాయంగా ఉన్నాయని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య కోఆర్డినేటర్ శివ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాబు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఒంటిమిట్టలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న బత్యాల



రాజంపేట, మేజర్ న్యూస్ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజంపేట పట్టణం లోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మెరుపు గురు వారం మొదటి రోజు విచ్చేసి శ్రీ దీక్షాబంధన దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శిం చుకుని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్య కర్తలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్ లో ఉన్న అమ్మవారి శాలలో గురువారం నుంచి 13వ తేదీ వరకు పది రోజులపాటు మండల పురోహితులు, అమ్మవారి శాల అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో నిర్వాహకులు శరన్నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ముందుగా అమ్మవారి ఆలయాన్ని నిర్వా హకులు మామిడి తోరణాలతో, అరటి పిలకలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయడం జరిగింది. ఈరోజు ఉదయం అర్చకులు గురు స్వామి శర్మ ఆధ్వర్యంలో అదనపు అర్చకులు రామావజుల. శ్రీకాంత్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ, పురాణం .జయేంద్ర శర్మ కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మహాగణపతి పూజ, ఆలయ స్వస్తి పుణ్యావాచ నము, పంచపాలక ,అష్టదిక్పాలక, నవగ్రహ, అమ్మవారి ప్రధాన కలిశ మంట పారాధన, రిత్వికరణము, కంకణధారణ, అమ్మవారి మూల,ఉత్సవ వరులకు పురుష సూక్త, లక్ష్మీ సూక్త ప్రకారంగా శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రధారణ, కనక భూషణ పుష్పతరువులతో ప్రత్యేక అలంకరణ, సహస్రనామార్చన, ఉభయదారుల ఆధ్వర్యంలో అష్టోత్తర కుంకుమార్చన కార్య క్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి మహా నివేదన,





మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అమ్మవారి శాల అధ్యక్షుడు సోమిశెట్టి. మనోహర్ బాబు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఒంటిమిట్ట అమ్మవారి శాలలో మండల ప్రజల, ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతో పది రోజులపాటు నవరాత్రులను భక్తిశ్రద్ధ లతో వేడుకగా నిర్వహిస్తున్నట్లు యావన్మంది పూజా కార్యక్రమాల్లో పాల్గొని నవరాత్రులను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. అనంతరం మొదటి రోజు సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి మాత దీక్షాబంధన అలంకారంలో ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించనుంది.

## దివంగత వీరభద్రయ్య అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ రాయచోటి మొట్ట మొదటి మున్సిపల్ చైర్మన్ దివంగత దేరంగుల వీరభద్ర య్య విగ్రహావిష్కరణ కార్య క్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి మండలం మాధవరం వడ్డేపల్లిలో గురువారం దివం గత వీర భద్రయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువ జన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కీర్తిశేషులు దేరంగుల వీర భద్రయ్య వడ్డెర కులస్తులైన ఆయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అన్నారు. ఈయన అన్ని కులా ల ప్రజలను కలుపుకొని రాయచోటి పట్టణాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. గతంలో దేరంగుల వీరభద్రయ్య మున్సిపల్ చైర్మన్ అయ్యేం దుకు మండిపల్లి కుటుంబం సహకరించడం జరిగిందన్నారు. రాయచోటి పట్టణానికి మొట్ట మొదటి మున్సిపల్ చైర్మన్‌గా ఉండి అప్పట్లో ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. దేరంగుల వీరభద్రయ్య నిరంతరం ప్రజా సేవకే అంకితమై ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక మంచి కార్యక్రమాలు చెప్పడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని రాయ చోటి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆరంభమైన నవరాత్రి ఉత్సవాలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా మహోత్సవాలు ఈ నెల 3 నుండి 13వ తేది వరకు కొనసాగుతాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ తెలి పారు. నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రతిరోజు సుప్రభాతం,అభిషేకము, కలశస్థాపన, నవగ్రహా రాధన, దుర్గా సప్తశతి పారాయణం, మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం, రోజు సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకారోత్సవం జరుగుతాయి.కావున భక్తాదులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అధ్యక్షులు ఓం ప్రకాష్ కోరారు.ఈ నెల 13వ తేది వరకు లోక కళ్యాణార్థమై ఆర్యవైశ్య కులం అభివృద్ధి కొరకు శరన్నవ రాత్రులందు ప్రతిరోజు దుర్గా సప్తశతి పారాయణం చేయడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం నవచండీ యాగం జరుగు తుందని, సాయంత్రం గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## వైభవోపేతంగా సోమేశ్వర స్వామి పండుగ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం సాలె వీధిలో వెలసిన శ్రీ సోమేశ్వర స్వామి పండుగ గురు వారం స్థానిక భక్తులు వైభవోపే తంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి తులసి పూజ, మారేడు దళపూజ, ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషే కాలు, ధూపదీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం ఆలయ ఆవరణంలో అగ్ని హెూత్రం, శాంతి పూజలు నిర్వహించారు. చివరిగా ధ్వజస్తంభం దీపారాధన ఆలయ మాడవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో బాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు, భక్తులు హాజరై పూజా కార్యక్రమా లలో పాల్గొని సోమేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీలకు మహర్దశ

### - జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ వెల్లడి




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీలో మహర్దశను తీసుకొద్దామని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె మండలం, చీకలబైలు గ్రామ పంచాయతీ, చీకలబైలు గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ ఎం.ప్రభాకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్ణహించడం జరిగింది. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఆర్థిక సంఘం నిధుల గ్రామ పంచాయతి నందు త్రాగునీటి సమస్యను నివారిం చుటకు, కొత్తగా డ్రైనేజి కాలువలు నిర్మించుటకు, వీధి దీపాలు నిర్వహణ కొరకు వినియోగించు కోవాలన్నారు.తదుపరి మిగిలిన నిధులను సురక్షిత నీటి వినియోగం కొరకు, ఆర్.ఓ ప్లాంట్ నిర్వహణ,చిన్ననీటి ట్యాంకులు అమచ్చు టకు, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి సౌర విద్యుత్తు ఉత్పాదనకు ఉపయోగించా లన్నారు. పంచాయతీలో పారిశుధ్యం,మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేయా లన్నారు. అనంతరం సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభు త్వంలో చీకలబైలు పంచాయతీపై నిర్లక్ష్యం చూపారని, నూతన ఎన్డీఏ ప్రభు త్వం ఏర్పడగానే అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. ఇందుకు సహాయ, సహకా రాలు అందిస్తున్న స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మిలకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రవి,గ్రామ సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు, ఇతర నాయకులు,గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ఆక్రమణపై దళితులు ధర్నా



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న సర్వే నంబర్ 2067-1 మొత్తం స్థలం రెండు ఎకరాల 20 సెంట్లు భూమిని గుల్ల వాండ్లపల్లికి చెందిన గ్రామస్తులు 50 సంవత్సరాల నుంచి స్మశాన వాటిక వినియోగిస్తున్నారు. ఈ స్మశాన వాటిక స్థలములో కొందరు భూ ఆక్రమణ దారులు భవనాలు నిర్మించారని, అప్పటికి రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోగా మిగిలిన స్థలములో గోరీలను తొలగించి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి తను వెంచర్ కోసం రోడ్డు మార్గము లేదని అక్ర మంగా స్మశాన వాటిక స్థలంలో రోడ్లు నిర్మిస్తుంటే గ్రామస్తులు అందరూ వెళ్లి గత మంగళవారం ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ విషయంపై రెవెన్యూ అధికారులలో స్పందన లేకపోవడంతో మరల గురువారం ఎమ్మార్వో దగ్గరికి వెళ్లి వివరణ అడగగా గ్రామస్తులు మీకు ఎటువంటి న్యాయం జరగదు మీకు దిక్కున చోటికి వెళ్లి చెప్పుకోండి అని దళితుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. దళిత మహిళలను కూడా చూడకుండా బయటికి నెట్టివేశారు. దీనితో గుల్ల వాండ్లపల్లి గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ తమకు న్యాయం జరగాలని మా స్మశాన వాటికను మాకు ఇప్పించాలని ఎమ్మార్వో పైన మరియు అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారి పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆవేదనలో వ్యక్తం చేశారు.

## వల్లెపువారి విందులో పాల్గొన్న మంత్రి



గాలివీడు, మేజర్ న్యూస్ : గురువారం గాలివీడు మండలం, కరిమిరెడ్డిగారి పల్లెలో ప్రముఖ టిడిపి నాయకులు నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కరిమిరెడ్డి వారి పల్లెకు చేరుకోగానే టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రికి స్వాగతం పలికారు. విందు భోజన కార్యక్రమం అనంతరం కరిమిరెడ్డి వారి పల్లె గ్రామ ప్రజలు వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. బాధితుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ వాసవి మాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## 108 కలిశాలను తీసుకొని వస్తున్నా ఆర్యవైశ్య మహిళలు





బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శ్రీ వాసవి మాత నవరాత్రి ఉత్సవాలను ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యారు. నవరాత్రి ఉత్సవాలో భాగంగా సూర్యో దయ పూర్వము శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారికి పురోహి తుల వేదమంత్రాలు సాక్షిగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు సుబ్బారావు కార్యదర్శి కొలిశెట్టి నాగరాజా ట్రెజరర్ ఇమ్మడి శెట్టి చంద్రశేఖర్మరియు సంఘ సభ్యులు, పెద్ది శెట్టి రిషికేష్‌ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో కలిశా స్థాపన న్ని అర్చకులు మంత్రపుష్పాలతో అంకురార్పణ చేశారు.దేవస్థానము నందు మహిళలు తెల్లవారుజాము 5 గంటల నుంచి అమ్మవారి గర్భగుడి చు ట్టూ 108 ప్రదర్శనలు తిరిగి ముక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కు కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దసరా ఉత్సవా లను పట్టణంలోని ఆర్యవైశ్యులు, ఉభయకర్తల సహకారంతో ప్రొద్దుటూరు తర్వాత బద్వేల్లో పట్టణంలో 11 రోజులు పాటు వివిధ రకాల పుష్పాలతో దేవత మూర్తులకు అలంకరించిఅత్యంత వైభవంగా ఉ త్సవాలు నిర్వహిస్తున్నామని. అదేవిధంగా పురవీధుల గుండావెయ్యి అడుగుల రంగురంగుల విద్యుత్ కాంతులతో చలువ ఏర్పాటు చేసామన్నారు పట్టణంలోని నలుదిక్కులలో దేవతా మూర్తులవిద్యుత్ కాంతుల భారీ కటౌట్లు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆనవాయి తి లో భాగంగా పట్టణంలోని శ్రీ వీరభద్ర దేవస్థానం, మహాలక్ష్మి దేవస్థానాలకు కమిటీ వారు మంగళ వాయిద్యాల నడుమ ఆలయములోని దేవత మూర్తులు దర్శించికోనీ కాయ కర్పూరం సమర్పించారు. అనంతరం దేవస్థానం కమిటీ సభ్యులు వర్తక సంఘం కమి టీ సభ్యులను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పోరుమామిళ్ల రోడ్డులోని మహాలక్ష్మి దేవస్థానం నందు ఏర్పాటుచేసిన కలిశాలలో గంగ యమునా సరస్వతి పలు పుణ్యం నదుల నుంచి తెప్పించిన గంగజలాలను 108 కళాశాలలో నింపి పురోహితులు వేద మంత్రాలు పూజలు నిర్వహించారు అనంతరం 108 మంది ఆర్యవైశ్య మహిళలు మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల గుండా వాసవి మాత నామస్మరణ చేస్తూ దేవస్థానానికి చేరుకున్నారు. కలిశాల కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య మహిళల చిన్నారులతో వేయించిన కోలాటం భక్తులను ఆకట్టుకున్నది. అనంతరం అర్చకులు 108 కలిశాలను దేవస్థానం నందు ప్రతిష్టించారు. ప్రతి దినం పురోహితుల ఆధ్వర్యంలో సోమాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి దినం అమ్మవారికి ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం ఇచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. దసరా మొదటి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దినం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగా కుండ అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు పట్టణంలోని ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకొని వారి కోరికలు నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నా మన్నారు. పోలీసు వారి సకాహారముతో ఏలాంటి ఆవాంఛనీయసంఘటన జరగకుండా పోలీస్ శాఖవారు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యక సంఘం కమిటీ సభ్యులు బంగారు అంగడి రవి. సుదర్శను జొన్నలగడ్డ సుధాకర్ బెస్త వేముల శ్రీనువాసులు, మహిళా మండలి గౌరవ అధ్యక్షులు కొండపల్లి దేవి మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, గౌరవ సలహాదారులు చింతకుంట దనమ్మ, చలపాటి కృష్ణవేణి మహిళా మండలి సభ్యులు యువజన సంఘం అధ్యక్షులు గుబ్బ పెద్ద వెంకట సుబ్బయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులోని ప్రతి ఇంటిలో ఫీవర్ సర్వే

## ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని 6వ వార్డులో ఉన్న, ప్రతి ఇంటిలో ఫీవర్ సర్వేను చేసినట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జ్వరాలకు కారణమైన దోమలను, వాటి లార్వా సర్వేను చేసి తగిన చర్యలను చేపట్టినట్టు తెలిపారు. దోమలు అవి వృద్ధి అయ్యే తొట్లు, కూలర్లు, పూల కుండీలు, తీసి పారవేసిన సైకిల్ టైర్లు, కొబ్బరి బోండాలు, తదితర వాటిల్లో దోమల లార్వా ఏమైనా ఉన్నదా? అని పరిశీలించినట్లు తెలిపారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వృద్ధి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు. దోమలు వాటి ద్వారా వచ్చే జ్వరాలపైన ప్రజలకు అవగాహనను కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా కార్యకర్త భారతి, 6వ వార్డు ప్రజలు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని కలసపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ రైతులకు వరి, ప్రత్తి పంట యాజమాన్యంలో సూచనలు ఇవ్వడం జరిగినది, ముఖ్యంగా వరి పంటలో సుడి దోమ యాజమాన్య పద్ధతులు మరియు పిచికారి చేయవలసిన మందులు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గురులక్ష్మి, ఏపీ.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆర్మీలో దేశ సేవచేసి పదవీ విరమణ



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక బలిజ సంఘం వీధికి చెందిన తిరుమలశెట్టి వేమ నారాయణ ఆర్మీలో 24 సంవత్సరాలు దేశ సేవచేసి పదవి విరమణ చేశారు. గురువారం ఆయన, భార్య సుజాత, పిల్లలతో వేంపల్లెకీ విచ్చేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో ఆయనను శాలువ కప్పి సన్మానించారు. 24 ఏళ్ల పాటు దేశ సేవచేసే భాగ్యం కలిగిందని, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కొత్తూరు రెడ్డయ్య, నాగమల్లికార్జున, సింగంశెట్టి రామాంజనేలు, కొణిదెల సుబ్బారాయుడు, ఎద్దుల రామకృష్ణ, తదితర కుటుంబం సభ్యులు, మీత్రులు పాల్గొన్నారు.

# శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలంలోని చిన్న చెప్పలి రైతు సేవా కేంద్రంలో ప్రారంభమైన శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏడిఏ. ఏవీ నరసింహారెడ్డి సందర్శించి శనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తనిఖీ చేయడం జరిగినది ఇందులో భాగంగా సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. రైతులకు ఎకరాకు 20 కేజీల బస్తాలు రెండు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు పది బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం మండలంకు 4460/- క్వింటాల్ వల్లూరు మండలం కు 2393/- క్వింటాల్లు ఎర్రగుంట్ల మండలం 3959/- క్వింటాల్లు, వీరపునాయన పల్లె మండలంకు 4070 క్వింటాల్లు శనగ విత్తనాలు మంజూరు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పీ దస్తగిరి ఉద్యాన సహాయకురాలు సుప్రియ రైతులు పాల్గొనడం జరిగినది.

# మహిళా మండలిఆధ్వర్యంలో పసుపు కుంకుమ పంపిణీ



బద్వేల్, మేజర్‌న్యూస్: పట్టణములోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు గురువారం దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి గుడి నందు ఏర్పాటుచేసిన పలు పుణ్య నదుల నుంచి తెచ్చిన పవిత్ర జలాలను 108 కలిశాలలో నింపి పురోహితుల వేదమంత్రాలు నడుమ పూజలు నిర్వహించి నఅనంతరం 108 కలిశాలలో నింపిన పవిత్ర జలాలను. ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించి మంగళ వాయిద్యాలు నడుమ పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యక రమేశ్వరిఅమ్మవారి సన్నిధిలో నీ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలిశాలు ను దేవస్థానంలో పురోహితులు స్థాపన చేశారు. కలిశాలు తెచ్చిన 108 మంది ఆర్యవైశ్య మహిళలకు బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పసుపు కుంకుమ గాజులు మరియు హ్యాండ్ బ్యాగ్ ను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు కొండపల్లి దేవి మహిళా మండల అధ్యక్షురాలు దేవతిలలిత మహిళా మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లింగాల మండలానికి 1838 క్వింటాళ్ల సబ్సిడీ బుడ్డశనగలు మంజూరు

## మండల వ్యవసాయ అధికారి రమేష్

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలో సబ్సిడీ శనగ విత్తనాల కొరకు నమోదు ప్రారంభమవుతుందని మండల వ్యవసాయధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలానికి మొత్తం 1838 క్వింటాళ్ల జేజీ-11 రకం శనగ విత్తనాలు మంజూరైనట్టు ఆయన తెలిపారు. వీటిని 25 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తారన్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ. 9400 కాగా సబ్సిడీ రూ.2350 పోనూ రైతు వాటా రూ.7050 చెల్లించాల్సి వుంటుందన్నారు. ఒక ఎకరాకు 40 కిలోల విత్తనాలను అందచేస్తామ న్నారు. అర ఎకరా వరకు ఒక 20 కిలోల బస్తా, ఒక ఎకరా వరకు రెండు 20 కిలోల బస్తాలు అందిస్తామన్నారు. ఒక్కో రైతుకు గరిష్టంగా 5 ఎకరాల వరకు 200 కిలోల విత్తనాలను అందచేస్తామని తెలిపారు. మండలంలోని శనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నంబర్తో సంభందిత రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి రమేష్ తెలిపారు.

# యుద్ధాన్ని వీడి సమన్వయం పాటించాలి

## బిషప్ డాక్టర్ కె.శామ్యూల్ బాబు



కడప ఏడురోడ్ల మేజర్ న్యూస్: ఇజ్రాయెల్, పాలస్తీనా రెండు దేశాలు యుద్ధ వాతావరణాన్ని విడిచి పెట్టి శాంతి మార్గంలో పయనించాలని వరల్డ్ పీస్ అంబాసిడర్ బిషప్ డాక్టర్ కె శామ్యూల్ బాబు హితవు పలికారు గురువారం స్థానిక కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు పగ, ప్రతీకారంతో రెండు దేశాలు యుద్ధం చేసుకోవడం వల్ల అమాయక ప్రజల మాన ప్రాణాలు పోవడమే కాకుండా ఆస్తి నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు రెండు దేశాలు వైరుధ్యం విదానాలు అవలంబించడం సరికాదన్నారు రెండు దేశాలు సమన్వయం పాటించి యుద్ధం ఆపాలని కోరారు ఈ నేపథ్యంలో పాలస్తీనాకు ఇరాన్, ఇరాక్ సపోర్ట్ చేస్తే, ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం అమెరికా సపోర్ట్ చేస్తోందని చెప్పారు దీంతో ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొంటుందని చెప్పారు. ఇందులో ఐక్య రాజ్య సమితి ప్రధాన పాత్ర పోషించి యుద్ధాన్ని నిలువరించాలని కోరారు. రెండు దేశాలు పౌరుషాన్ని విడిచిపెట్టి స్నేహ పూర్వక సంబంధాలు పెంచుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో ఉండి ప్రతిపక్ష పాత్ర పోసించి చూడు జగన్ రెడ్డి

## జిల్లా అధికార ప్రతినిధి మునీ శేఖర్ రెడ్డి



చాపాడు మేజర్ న్యూస్ : జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఉండి ప్రతిపక్ష పోసిస్తే తెలుస్తుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మునీ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం చాపాడులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిన్నటి దినం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను సీఎంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుంది అని మాట్లాడారు. అయ్యా! జగన్ మోహన్ రెడ్డి మీ ఐదు సంవత్సరాల పాలనను ప్రజలు భరించలేకనే మీకు 11సీట్లు ఇచ్చిన మీ ప్రవర్తనలో మార్పు రాలేదని. నేను ముఖ్యమంత్రిగా ఉన్నింటే ఈ పథకాలు చేస్తానని చెప్పడం చూస్తుంటే మీరు అధికారం చేపట్టిన ఏడు నెలల వరకు ఏఒక్క పథకం ప్రారంభించలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే మేనిఫెస్టోలో పెట్టిన హామీలలో నాలుగు వేల రూపాయలు పింఛన్ పథకం మీకు కనబడుట లేదా! పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ కనబడుట లేదా! నిరుద్యోగులకు 16వేల డీఎస్సీ పోస్టులు కనబడలేదా! మీ ప్రభుత్వంలోని మాజీ ఎమ్మెల్యేలు నాయకులు ప్రజలను పీడించి లాక్కున్న భూముల ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు కనబడలేదా! మీరు రైతులకు ఇవ్వాల్సిన 16వేల కోట్ల నిధుల విడుదల కనబడలేదా! మీ ప్రభుత్వంలోని ఆరోగ్యశ్రీ సంబంధించి హాస్పిటల్స్ కి ఇవ్వవలసిన బకాయిలు విడుదల కనబడట లేదా! విజయవాడ వరద బాధితులకు సంబంధించి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 10 రోజులు కలెక్టరేట్లో కూర్చొని బాధితులకు అండగా ఉండి ఐదులక్షల కుటుంబాలకు 500 కోట్ల నిధులను అకౌంట్లో జమ చేయడం కనబడలేదా. ఇవన్నీ రాష్ట్రంలో మీరు ఉండి ప్రతిపక్ష పాత్ర పోషిస్తే అర్థం అవుతాయన్నారు.

# కలెక్టరను కలిసిన బీటెక్ రవి



కడప, మేజర్‌న్యూస్: కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో భేటి అయ్యిన మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) , ఆయన సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌ను కోరడమైనది. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బీటెక్ రవి కి హామీ ఇవ్వడం జరిగింది.

# మండలానికి 887 క్వింటాల సెనగలు మంజూరు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలానికి 887 క్వింటాల సెనగలు మంజూరు కావడం జరిగిందని పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారం తెలియజేస్తూ క్వింటాల్ ప్రైజ్ ?9,400 సబ్సిడీ 2350 పోంగ రైతు వాటా 7050 రూపాయలు . రిజిస్ట్రేషన్స్ శనివారం నుంచి స్టార్ట్ చేయడం జరుగుతుంది కావాల్సిన సెనగలు కావలసిన రైతులు తమ పాసుబుక్ ఆధార్ తీసుకొని ఆర్‌ఎస్కే సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి పులివెందుల వారు కోరడమైనది తెలియజేశారు.

# డాక్టర్ ఈసీ గంగిరెడ్డికి ఘన నివాళులు



పులివెందుల మేజర్ న్యూస్ : ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ ఈసీ గంగిరెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి దగ్గర ఆయన భార్య సుగుణమ్మ,కొడుకు దినేష్ కుమార్ రెడ్డి,కూతురు భారతి వారి కుటుంబ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు నివాళులు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది.. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అని, ఆయన నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద వైయస్సార్ కుటుంబ సభ్యులు అభిమానులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నివాళులు అర్పిస్తూ ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వైకాపా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరు ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐగా సిద్దయ్య



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐగా వై. సిద్దయ్య గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో నంద్యాలలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి,ప్రస్తుతం బదిలీపై ముద్దనూరుకు విచ్చేసి ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

# నీటి కలుషిత కాలనీని పరిశీలించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్.డి.



జమ్ములమడుగు రూరల్, మేజర్‌న్యూస్:జమ్ములమడుగు మున్సిపాలిటీ పరిధిలో కన్నెల్లూరు, నేతాజీ నగర్ లో బుధవారం నీరు కలుషితం కావడం వల్ల దాదాపు 25 మంది కాలనీ ప్రజలు పలు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు నీటి పరీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడ ఏ పొరపాటు జరగకుండా తగు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో, నాలుగు జిల్లాల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్ డి విశ్వనాథ్ అలాగే, ఈఈ చెన్నకేశవరెడ్డి, అధికారులు గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డిని పలు వివరాలను అడిగి తెలుసుకుని ఆ కాలనీని పరిశీలించారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా,చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, శానిటరీ మధు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని ఎమ్మెల్యే మాధవి రెడ్డి గృహంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను మాధవి రెడ్డి స్వీకరించారు. మాధవి రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ప్రతి సమస్యకు పరిష్కారం అందిస్తామన్నారు. వీలైనంతవరకు తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం అందిస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్న అన్నారు. ఇచ్చిన హామీని ప్రతి ఒక్కటి నెరవేరుస్తామని మాధవి రెడ్డి వెల్లడించారు.

# శోభాయమానంగా ప్రారంభమైన శరన్నవరాత్రి వేడుకలు

## అమ్మవారికి పట్టు వస్త్రాల అలంకరణ



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో గురువారం ఉదయం శ్రీ వాసవి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మాజీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి సతీమని శ్రీ లత ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. శ్రీలత శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గురువారం సాయంత్రం స్వామి వారు మత్యవతారం పెద్ద శేసా వాహనం పల్లకి సేవ జరగనున్నదని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

# ప్రతి రైతు వ్యాధి నిరోధక శక్తి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి




కమలాపురం, మేజర్ న్యూస్ : విత్తనాలు వేసే సమయంలో రైతులు వ్యాధి నిరోధక శక్తి గల విత్త నాలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు. గురువారం కమలాపురం మండలం పెద్ద చెప్పలి, దేవరాజు పల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేరుశనగ పంట అపరాల పంటల సాగు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణను గూర్చి రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. మేలైన రకాల మరియు వ్యాధి నిరోధక శక్తి గల రకాలను రైతులు ఎంపిక చేసుకోవలసినదిగా తద్వారా అధిక దిగుబడులను సాధించ వచ్చని తెలియజేశారు. రైతులు వేరుశనగ విత్తనాలు పొలంలో చల్లే 48 గంటల ముందు టెబుకేనజోల్ 1 గ్రా లేదా 3 గ్రాములు థైరం ఒక కేజీ విత్తనానికి మరియు ఇమిడా క్లోప్రిడ్ 5 ఎం ఎల్,1 కేజీ విత్తనానికి విత్తన శుద్ధి తప్పక చేయవలసిందిగా తెలియజేశారు. విత్తన శుద్ధి చేయడం వలన 15 నుంచి 25 రోజుల వరకు ఎటువంటి చీడపీడలు ఆశిం చకుండా ఉంటాయని తెలియజేశారు. 25% రాయితీతో శనగ విత్తన పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్లు , రైతు సేవా కేంద్రాలలో ప్రారంభించబడ్డాయని, రైతులకు తెలియజేశారు. శనగ విత్తనాలు పూర్తి ధర 9400 రూపాయలు కాగా, ?7050 రూపాయలు రైతు వాటా గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఓబయ్య , ఎంపీటీసీ చెన్నకేశవ , ఎక్స్ సర్పంచ్ నాగిరెడ్డి , వ్యవసాయ సిబ్బంది మంజుల మరియు రైతులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## అన్నమయ్య జిల్లాలో పాల ఉత్పత్తి పెంచాలి
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్న మం డెం మండలం, బోరెడ్డి గారిపల్లెలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబి రం లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షే మమే ధ్యేయంగా వారికి అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుం దన్నారు. జిల్లాలోని రైతులందరూ వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం కూడా పాటించాలన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కానప్పుడు వర్షాలు సరిగా పడనప్పుడు రైతుల కుటుంబాలు చితికి పోకుండా పాడి పశువుల పెంపకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామీణ యువతీ యువకులకు నిరుద్యో గులకు పాడి పరిశ్రమ చక్కటి ఉపాధి అందిస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు వాడికి సంబంధించిన రుణాలు సబ్సిడీలు తెలియ జేస్తూ ఎక్కువ మంది పాడి రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను కోరారు. ఈ సందర్భంగా సబ్సిడీ రుణాలు తదితర వివరాలను పాడి రైతులకు తెలియజేయాలని మంత్రి పశుసంవర్ధక శాఖ అధికారులకు. సూచిం చారు. అనంతరం లేక దూడల కృత్రిమ గర్భం ద్వారా పుట్టినటువంటి సంకర జాతి దూడల ప్రదర్శనను మంత్రి తిలకించి బహుమతి పొందిన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి దూడకు కన్సిలేషన్ బహు మ తులు అందజేయడం జరిగింది. బోరెడ్డిగారిపల్లెలో రోజు ఉదయం, సాయం త్రం లీటర్లు 300 లీటర్లు పాల సేకరణ జరుగుతోందని దీన్ని మరింత పెంచి రైతుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమానికి ముందు మంత్రి గోపూజ చేసి ప్రారంభించారు.

# శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రారంభమైన దసరా ఉత్సవాలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారిపల్లి నందు వెలసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు ఘనం గా ప్రారంభమయ్యాయి. ఇందు లో భాగంగా తొలిరోజైన గురు వారం పసుపు అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. పెద్దఎత్తున అమ్మవారి భక్తులు శ్రీచౌడేశ్వరి దేవి అమ్మ వారిని దర్శించుకొని కృపాకటా క్షానికి పాత్రులయ్యారు. శ్రీచౌడే శ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆల యంలో భక్తుల కు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్పాహార దాతలు జి.చిన్న రెడ్డయ్య మరియు ఎన్.నాగేష్‌ను ఆలయ కమిటీ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పురాణం చంద్రశేఖర్ మాట్లా డుతూ శ్రీచౌడేశ్వరీ దేవి అమ్మవారి 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దసరా శు భాకాంక్షలు తెలిపారు. గురువారం మొదలైన నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 12వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఇందులో భాగంగా రోజు ఉదయం అమ్మ వారికి పంచామృతాభిషేకం, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణలు, మహా మంగళహారతులు, తీర్థ ప్రసాద ముల వినియోగం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి బండి పవన్‌కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,33వ వార్డ్ కౌన్సిలర్ ఎం.వి.రమణ, శ్రీనివాసులు ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి 60వ వార్షికోత్సవ వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : స్థానిక కదిరి రోడ్డులోని ఎల్ఐసి కార్యా లయంలో ఎల్ఐసి 60వ వార్షికోత్సవ వేడుక లను గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసి ఏజెంట్ నరసిం హారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అన్నివిధాల భరోసా కల్పిస్తూ ఒక తోడు నీడగా ఎల్ఐసి ఉపయోగపడు తుందన్నారు. దేశంలోని మొట్టమొదటి స్థానంలో ఎల్ఐసి ఉండడం గర్వకారణ మన్నారు. ఇలాంటి సంస్థలు తాను ఏజెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆర్థికంగా, సహాయనిధిగా ఎల్ఐసిని వాడుకుంటున్నారని తెలిపారు. 60 సంవత్సరాల్లో ఎంతోమంది భారతదేశంలో ఎల్ఐసి వల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పాలసీలు ప్రవేశపెట్టి ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతా మని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి డీవోలు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## డాక్టర్ మునికుమార్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లోని మారు మూల గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండా లని సూచించారు. గురువారం గోపి దిన్ని, రేణిమ కుల పల్లె గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఆయనతోపాటు డాక్టర్ ఆశాలత రక్తపోటు, మధు మేహం వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా చికిత్సలు చేసి వారికి పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పారిశుద్ధంతోపాటు పరిసరాల శుభ్రత, తాగునీరు కాచి వడబోసి తాగాలని, దోమ తెరలు వాడాలని చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్య శాలను సంప్రదించాలని సూచించారు. వైద్య శిబిరంలో మేల్ వర్కర్ కృష్ణ నాయక్, ఏఎన్ఎం భారతి, సుజాత, ఆశా కార్యకర్తలు చంద్రకళ, నిర్మలమ్మ, వెంకటరమణమ్మ, ప్రభావతి రోగులు పాల్గొన్నారు.

# నయా కోడూరు... నయా దందా

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో ఉన్నామా అనే అనుమానాలు కలుగుతాయి. ఎందుకంటే ఇక్కడ పేదల పేరుతో పెద్దలు స్వాహా చేసిన స్థలాలలో పెద్ద పెద్ద భవనాలు వెలిశాయ్. మరి పేద ప్రజలకే పట్టాలి ఇచ్చుంటే ఇంత పెద్ద భవనాలను కట్టే స్తోమత వారి కి ఉంటే వారు పేదవారు ఎలా అవుతారు. కొత్త కోడూరు లేఅవుట్ల మాటున జరిగిన అవినీతి దందాపై అధికారులు సమగ్ర విచారణ జరిగితే పెద్ద పెద్ద నాయకుల బాగోతాలు బయటపడతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కొత్తకోడూరు రికార్డు పదిలమేనా?**

రైల్వే కోడూరు కి అనుకొని ఎంతో విలువైన కొత్తకోడూరు కు సంబంధించి రికార్డు పదిలమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎందు కంటే ఇక్కడ స్థలాలను కాజేసి బాగానే వెనకేసుకున్న కొందరు ఘనులు రికార్డు లను కూడా తారుమారు చేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం కొత్తకోడూరులో వెలసిన భవనాలకు, లేఅవుట్లకు, రికార్డులకు, అక్కడ అను మతులకు, విద్యుత్ కనెక్షన్లకు ఎటువంటి సంబంధం ఉండదని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పేదల కోసం లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నా మని చెప్పి ఎంతో విలువైన ఇళ్ల స్థలాలను అప్పనంగా పేదల పేరుతో చాలా మంది స్వాహా చేసి బాగానే లాభపడ్డారని, అర్హులు ఎవరో తేల్చకుండా రాజకీయ ఒత్తులతో అధికారులు మౌనముద్ర పాటించడంతో నయా కోడూరు లో నయా మోసాలు మొదలై ప్రస్తుతం భారీ రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నాయని, ఇందులో రైల్వే కోడూరు నియోజకవర్గంలో బాగా పలుకుబడి ఉన్న నాయకులకు కూడా కొన్ని ఫ్లాట్లు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మరి పేదల కోసం వేసిన కొత్త కోడూరు ఇళ్ల స్థలాలలో మరి పెద్దలకు ఎలా స్థలాలు వచ్చాయో అర్థం కాని విషయం గా మారింది. బినామీల పేరుతో నయా కోడూర్ అభివృద్ధి పనులలో భాగంగా నాయకులు, కొందరు కబ్జాదారులు బాగానే లాభ పడ్డారని రైల్వే కోడూరు ప్రజలు కోడైకొస్తున్నారు. ప్రస్తుతం కొత్త కోడూరులో సర్వే చేస్తే ఎంత అవినీతి జరిగిందో ఇట్టే తెలిసి పోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి అధికారులు కొత్త కోడూరు పై దృష్టి సారించి పేదల మాటన పెద్దలు చేసిన దంధాను బయట పెడతారో లేక గతంలో మాదిరి రికార్డు కనిపించడం లేదు నేడు రేపు అని స్వామి భక్తిని చాటుకుంటారో వేచి చూడాలి.

# మండల పరిషత్‌లో నలుగురు బదిలీ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యా లయం నుండి నలుగురు అధికారులు బదిలీపై వెళ్లారు. ఎంపీడీవో సురేంద్ర నాథ్ తొట్టంబేడుకు, ఏవో ఆనంద్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వివేకానంద కొత్తకోట మండలం, టైపిస్ట్ కళావతి కురబలకోట మండలానికి బదిలీపై వెళు న్నారు. ఈ సందర్భంగా గురువారం తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాల యం సచివాలయ ఉద్యోగులు వారిని ఘనంగా సత్కరించారు. ఎంఈఓ త్యాగ రాజు, ఈఓఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్ ఏపీవో అంజనప్ప తంబళ్లపల్లె మండల అభివృద్ధికి వారు చేసిన కృషి ని కొనియాడారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో కార్యా లయ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువ లేమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధునికి సీనియర్ సిటిజన్స్ బాసట



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ దృష్టికి మదనపల్లి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వైశ్య బ్యాంకు రమణ, 88 ఏళ్ల వయో వృద్ధుడైన చిల్లగట్టి లక్ష్మన్న అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలియజేయగా వెంటనే రమణ మునిగోపాలకృష్ణ వారి ఇంటికి వెళ్ళి పండ్లు ఫలహారాలు అందజేసి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. సీనియర్ సిటిజన్లుగా తాము అండగా వుంటామని భరోసా నిచ్చారు. 88 ఏళ్ళ వృద్ధాప్యంలో భార్య చనిపోవడంతో దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. అతనికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. వారిలో కుమారుడికి కౌన్సిలింగ్ ఇచ్చి తండ్రి బాగోగులను చూసుకోవాలని చెప్పడం జరిగిందని, అతనికి ధైర్యం చెప్పామన్నారు.

# కుమ్మర మాన్యం స్వాహా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. ఏడో పేజీలో భూమి విక్రయించిన వాళ్ల ఫొటోలు ఉన్నాయి. ఎనిమిదో పేజీలో భూమి కొనుగోలు చేసిన వాళ్ల ఫొటోలు ఉన్నాయి. తొమ్మిదో పేజీలో సబ్ రిజిస్ట్రార్ ఆమోదముద్ర ఉంది.

**ఎందుకని ఈ వివరాలు లోపించాయి**

- ఫ్యాక్టరీ ఉందని చెప్పడానికి సంబంధించిన పత్రాలు లేవు. ఎందుకంటే ఫ్యాక్టరీనే లేదు. ఫ్యాక్టరీ ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ చేయించిన ఆ స్థలంలో 14 ఏళ్ల తర్వాత కూడా కంపచెట్లే ఉన్నాయి.
- ఏపీఐఐసీకి భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన అలినేషన్ ఉత్తర్వులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఆ ఏరియాలో ఒక్క సెంటు కూడా ఏపీఐఐసీకి కేటాయించలేదు.
- కనీసం పొజీషన్ సర్టిఫికెట్టు కూడా లేదు. ఇది పుట్టించి పెట్టుకోవడం వాళ్లకు పెద్ద పని కాదుగానీ, ఎందుకనో దాని జోలికి పోలేదు.
- కనీసం అడ్రస్ ప్రూఫ్ కూడా పెట్టలేదు. దానివల్ల వచ్చే ఇబ్బందులు ఏముం టాయో వాళ్లకే తెలియాలి. మరీ దారుణం ఏమంటే ఇంత తప్పుల తడకగా ఉన్న ఈ రిజిస్ట్రేషన్ సక్రమంగా జరిగిందని ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్ కూడా రాతపూర్వక సమాధానం ఇస్తున్నారు.

**రిజిస్ట్రేషనుకు అసలోళ్లు రాలేదు**

ఆ భూమి అమ్మిన ఏపీఐఐసీ జోనల్ మేనేజరు రిజిస్ట్రేషనుకు రాలేదు. ఏరియా మేనేజరును పంపించారు. భూమి కొనుగోలు చేసిన ప్రొప్ర యిటర్ రాలేదు. ఆయన తమ్ముడిని పంపించారు.

**పోలీసు బలగాలతో భూమి స్వాధీనం**

ఈ భూమి తమదేనని, కుమ్మర మాన్యం కాదని ఏపీఐఐసీ అధికారులు ఇప్పటికీ బొంకుతూనే ఉన్నారు. అలినేషన్(భూమి కేటాయింపు) ఉత్తర్వులు చూపించ మంటే మాత్రం ఎక్కడో ఉన్నాయంటున్నారు తప్ప చూపించడం లేదు. ఆ భూమి తమదేనని చెప్పడానికి బలం చేకూర్చుకునేందుకు పోలీస్ బలగాల ను పెట్టి మరీ ఆ భూమిని ఆ ప్రొప్రయిటరుకు అప్పగించినట్లు చెబుతున్నారు. ఈ భూమి హక్కుదారులు ఏపీఐఐసీ సర్వే కోసం వెళ్లినప్పుడు అడ్డుకుంటే పోలీసుల తో వాళ్లను ఈడ్చిపడేసి మరీ భూమిని స్వాధీనం చేసుకున్నారని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ధ్యేయం

**రవాణా వ్యవస్థలో ప్రయాణికులకు మెరుగైన సేవలు - త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





రాయచోటి, మేజర్ న్యూస్ : ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు 9 నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల కోసం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగు తుందన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నూతన బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని నూతన ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా రాయచోటి నుంచి విజయవాడకు, మదనపల్లి నుంచి విజయవాడకు సూపర్ లగ్జరీ బస్సు, రాయచోటి నుంచి తిరుమలకు డైరెక్టుగా రెండు సప్తగిరి ఎక్స్ ప్రెస్, పీలేరు నుంచి తిరుపతికి మూడు బస్సులుఅందులో ఒకటి ఆర్డినరీ రెండు ఎక్స్ ప్రెస్ బస్సులు, రాయచోటి నుంచి వేంపల్లి కు ఒక ఎక్స్ ప్రెస్ మొత్తం తొమ్మిది నూతన బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయచోటి బస్టాండ్ నుంచి ఎస్ఎన్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# మహిళా మండలి ఆధ్వర్యంలో పసుపు కుంకుమ పంపిణీ



బద్వేల్, మేజర్న్యూస్: పట్టణములోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు గురు వారం దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి గుడి నందు ఏర్పాటుచేసిన పలు పుణ్య నదుల నుంచి తెచ్చిన పవిత్ర జలాలను 108 కలి శాలలో నింపి పురోహితుల వేదమంత్రాలు నడుమ పూజలు నిర్వహించి నఅనంతరం 108 కలిశాలలో నింపిన పవిత్ర జలాలను. ఆర్యవైశ్య మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించి మంగళ వాయిద్యాలు నడుమ పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకరమేశ్వరిఅమ్మవారి సన్నిధిలో నీ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలిశాలును దేవస్థానంలో పురోహితులు స్థాపన చేశారు. కలిశాలు తెచ్చిన 108 మంది ఆర్యవైశ్య మహిళలకు బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పసుపు కుంకుమ గాజులు మరియు హ్యాండ్ బ్యాగ్ ను ఉచితంగా పం పిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు కొండపల్లి దేవి మహిళా మండల అధ్యక్షురాలు దేవతిలలిత మహిళా మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బద్వేల్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు.



చెన్నూరులో శైలపుత్రి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు



ముద్దనూరులో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం



పోరుమామిళ్లలో రాజరాజేశ్వరి దేవి అలంకరణ అమ్మవారు.



కన్యతీర్థంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో శ్రీ బాలత్రిపుర సుందరి దేవి



పులివెందులలో దీక్షబందని అలంకారంలో అమ్మవారు

# 252 మొబైల్ ఫోన్లు రికవరీ

**ఇప్పటి వరకు మొత్తం 1026 ఫోన్లు రికవరీ ...వాటి విలువ రూ. 1.96 కోట్లు**

**విలేకరుల సమావేశంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**



రాయచోటి క్రైమ్, మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లాలో ఆరో విడతలో 252 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ నుండి 2024 సెప్టెంబర్ నెల వరకు పోగొట్టుకున్న వారి మొబైల్స్ ను అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ సిబ్బంది సంయుక్తంగా 6వ సారి 252 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ 252 మొబైల్స్ ఫోన్ల విలువ సుమారు 40 లక్షల రూపాయలు వుంటుందన్నారు. ఇప్పటి వరకు 5 విడతలలో సుమారు 774 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. రూ.1.56 కోట్లు విలువ గల సెల్ ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అందచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 6వ విడతలో 252 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మొత్తం ఆరు విడతలలో 1026 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. వాటి విలువ రూ.1 కోటి 96 లక్షలు ఉంటుందన్నారు. రికవరీ చేసిన సెల్ ఫోన్లను బాధితులకు అందచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 8688830012కు "హాయ్" అని మెసేజ్ చేసిన వెంటనే మీరు ఒక గూగుల్ లింకుని రిసీవ్ చేసుకుంటారన్నారు. ఆ లింకును క్లిక్ చేసి మీ యొక్క వివరములు మీ మొబైలు వివరములను తెలియపరుస్తూ ఆ మొబైలును కొన్న బిల్ పేపర్, లేదా మొబైలు బాక్స్ను మీరు అప్లోడు చేసి సబ్మిట్ చేయల న్నారు. మొబైల్స్ను రికవరీ చేసి స్వాధీనం చేసుకొని బాధితులకు అంద జేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మంజునాథ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నరసింహ నాయక్, రవి శంకర్, కానిస్టేబుల్స్ అబ్దుల్ సాహుల్, రాధా, ఇలియాస్, ఫామిన్, దేవేంద్ర ఉన్నారు.

# 555 మొబైల్ ఫోన్లు రికవరీ

**ఇప్పటి వరకు మొత్తం 4068 ఫోన్లు రికవరీ ...వాటి విలువ రూ. 7.4 కోట్లు**

**విలేకరుల సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు**



కడప క్రైమ్, మేజర్న్యూస్: బిల్లు లేకుండా మొబైల్ ఫోన్ కొనుగోలు చేయవద్దని సూచించిన ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. బాధితులకు మొబైల్ ఫోన్లు ముట్ట జెప్పడంలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిన కడప జిల్లా పోలీసులు నిలిచారు. కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్వర్క్ నిఘా, డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్ రికవరీ ఆపరేషన్లో సఫలమయ్యారు. పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 555 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడింది, వీటి విలువ సుమారు రూ. 1.8కోట్లు ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 5 విడతల్లో మొత్తం రూ. 7.4 కోట్లు విలువైన 4068 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి. విజయ వంతమైన ఆపరేషన్కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, జీపిఎస్ ట్రాకింగ్, ఐఎమ్ ఈ ఎల్ ట్రేసింగ్, మరియు సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ శాఖ తెలిపింది. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ బృందం ఉపయోగించి మరింత వేగవంత మైన ఫిర్యాదు పరిష్కారంతో మంచి ఫలితాలను చూపి స్తోంది. ఎస్పీ హర్షవర్ధన్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియాతో మాట్లాడుతూ, "మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఆధారిత ట్రాకింగ్, జియో లోకేషన్, డేటా అనలిటిక్స్ పద్ధతుల ద్వారా ఫోన్లు త్వరితగతిన రికవరీ అవుతాయన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని, పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఫోన్లను బ్లాకింగ్, డేటా ప్రోటెక్షన్, సెక్యూరిటీ ఫీచర్లు వినియోగించి, సురక్షితంగా రికవరీ చేయబడుతుందన్నారు. మొబైల్ మిస్సింగ్, దొంగతనం జరిగినప్పుడు బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలన్నారు. సిమ్ కార్డ్ నెంబర్ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాలన్నారు. 2-ఫ్యాక్టర్ ఆథెం టికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలని, పోర్టల్ ద్వారా ఫిర్యాదు రైజ్ చేయాలన్నారు. ఎస్పీ సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ, ఈ రికవరీ ఆపరేషన్లో ముఖ్యంగా పనిచేసిన సిబ్బందికి పురస్కార పత్రాలు అందజేశారు.

# వెంకటాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





పులివెందులఅర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు చిన్న వెంగయ్య అరటి పంట లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో తోటను పరిశీలించి గమనించగా మొక్క ఎదుగుదలకు గమనించడం జరిగింది అన్ని రకాల పోషకాల అభివృద్ధి కోసం జీవామృతం పారించాలని నిర్ణయించడం జరిగింది. అదే గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో రైతులతో ఆమె మాట్లాడుతూ సెనగలేసే రైతులకు సబ్సిడీ కింద 1880 క్వింటాలు మండలంలోని రైతులకు కావాలని జిల్లాకు తెలియజేయడం జరిగింది తార్పాలిన్ పట్టలు, స్ప్రేర్లు కల్టివేటర్స్ అన్నీ కూడా సబ్సిడీకి ఇవ్వడానికి యూనిట్ పెట్టడం జరిగింది.పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ,బుధవారం నిర్వహించడం జరుగుతుంది ఈ పొలంబడి కార్యక్రమంలోని గ్రామ రైతులందరినీ భాగస్వామ్యం చేసి పంట కాలము పూర్తి అయ్యేవరకు పంటకు వచ్చే తెగులు పురుగులు సూక్ష్మస్తుల లోపాల గుర్తించి వాటికి నివారణ కొరకు ఏమి చేయాలన్నది ఆ పొలం పిలుస్తోంది కార్యక్రమం సమయంలో నిర్ణయం తీసుకుని యజమాన్య పద్ధతులన్నీటిని కూడా పాటించి సకాలంలో చేయటం వాటిని రైతుల అందరికీ కూడా అవగాహన వచ్చేలా తెలియజేయడం జరుగుతుంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగలక్ష్మి,, ఆత్మ బిటిమ్ రాజారెడ్డి,ప్రకృతి వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి సుబహానిబీ, ముని లక్ష్మి,లక్ష్మీదేవి, జయలత,శివ పార్వతి రైతులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు కాంబెల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న రమాదేవి అనే మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో 0+ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావు గారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు సురేష్ చేత %ూ%ం పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,జమ్మలమడుగు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్ పాల్గొన్నారు.రక్త దాత అయినటువంటి సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

# దసరా పండుగకు ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

## ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి డిమాండ్.

జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆకాంక్షలకు అభిమతానికి అనుగుణంగా ఏ నూతన ప్రభుత్వం 12వ పిఆర్సి అమలు లో భాగంగా మధ్యంతర బృతిని ఈ దసరా పండుగకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కానుకగా ప్రకటించాలని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భీమా పథకం అయిన ఏ.పి.జి.యల్.ఐ మరియు ప్రావిడెంట్ ఫండ్ కు చెందిన ఫైనల్ పేమెంట్లు,లోన్ చెల్లింపులు సంవత్సరంపైగా పెండింగ్‌లో పెట్టారని ఉద్యోగుల దాచుకున్న సొమ్మును వారి అవసరాలకు సకాలంలో ఇవ్వకుండా పాలనకు ఉపయోగించుకుంటున్నారని ఇది అనైతికం అని వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే వారి అకౌంట్స్ కు జమ చేయాలని ఆయన కోరారు. సిపిఎస్ ఉద్యోగుల కాంట్రిభ్యూషన్ వారి ప్రాన్ అకౌంట్స్‌కు జమ చేయడంలో కొన్ని నెలలుగా నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు సమీక్షించి వారి ఖాతాలకు జమ చేయాలని రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. జమ్మలమడుగు పట్టణంలో వివేకానంద జూనియర్ కళాశాలలో జరిగిన ఎస్టియు ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించగా మైలవరం జమ్మలమడుగు పెద్దముడియం మండలాల ఎస్ టి యు నాయకులు కార్యకర్తలు జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరైన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాషా మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంలో బోధన అభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయుడు నిమగ్నం అయ్యేలాగా ఆ దిశగా బోధనేతర పనులకు మంగళం పాడుతూ




విద్యాశాఖ మంత్రి నిర్ణయాలు తీసుకుంటే విద్యారంగానికి మంచి చేసిన వారు అవుతారని అభిప్రాయపడ్డారు అలాగే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి గ్రాంట్లు మంజూరు చేయలేదని తక్షణం ఈ ప్రభుత్వం అక్టోబర్ మాసాంతం లోపు పాఠశాల నిర్వహణ గ్రాంట్లను మంజూరు చేయాలని కోరారు. ఈ సర్వసభ్య సమావేశం సందర్భంగా జమ్మలమడుగు ప్రాంతంలోని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అలాగే సంఘంలో వివిధ పదవులు పొందిన వారికి ఘన సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి బాలగంగి రెడ్డి రషీద్ ఖాన్ సీనియర్ నాయకులు గురుకుమార్ కుండా భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్లు సుబ్రహ్మణ్యం శివారెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అట్లేటిక్స్ పోటీలకు ఎంపికైన విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు ఈనెల రాజమండ్రిలో రాజమం డ్రిలో నాలుగు ఐదు ఆరు తేదీలలో జరగబోయే స్టేట్ జూనియర్స్ పోటీలకు విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థి పివీ చరణ్ తేజ జిల్లా జతక ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థి పివీ చరణ్ తేజకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు చదువులోనే కాకుండా ముందు న్నారని ప్రతి ఒక్క విద్యార్థిలో ఉన్నటువంటి సామర్థ్యాలను వెలికి తీసి మంచి ప్రయోజకులుగా మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు తెలిపారు. అనం తరం పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ మా పాఠశాలలో కూడా సమా న ప్రాతినిత్యం ఇవ్వడం జరుగుతుందని అందుకు కావలసినటువంటి క్రీడా పరికరాలు ఉన్నాయని అందుబాటులో ఉన్నాయని తెలిపారు కనుక విద్యార్థులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కూడా చూపించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పిఈటీ సంజీవ్,షాహిన్, విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మండలంలోని వెంకటాపురం గ్రామంలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ రైతు చిన్న వెంగయ్య అరటి పంట లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో తోటను పరిశీలించి గమనించగా మొక్క ఎదుగుదలను గమనించడం జరిగింది అన్నారు.అన్ని రకాల పోషకాల అభివృద్ధి కోసం జీవామృతం పారించాలని నిర్ణయించడం జరిగింది. అదే గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో రైతులతో ఆమె మాట్లాడుతూ సెనగలేసే రైతులకు సబ్సిడీ కింద 1880 క్వింటాలు మండలంలోని రైతులకు కావాలని జిల్లాకు తెలియజేయడం జరిగింది తార్పాలిన్ పట్టలు, స్ప్రేర్లు కల్టివేటర్స్ అన్నీ కూడా సబ్సిడీకి ఇవ్వడానికి యూనిట్ పెట్టడం జరిగింది. పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ,బుధవారం నిర్వహించడం జరుగుతుంది ఈ పొలంబడి కార్యక్రమంలోని గ్రామ రైతులందరినీ భాగస్వామ్యం చేసి పంట కాలము పూర్తి అయ్యేవరకు పంటకు వచ్చే తెగులు పురుగులు సూక్ష్మస్తుల లోపాల గుర్తించి వాటికి నివారణ కొరకు ఏమి చేయాలన్నది ఆ పొలం పిలుస్తోంది కార్యక్రమం సమయంలో నిర్ణయం తీసుకుని యజమాన్య పద్ధతులన్నీటిని కూడా పాటించి



సకాలంలో చేయటం వాటిని రైతుల అందరికీ కూడా అవగాహన వచ్చేలా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి,, ఆత్మ బిటిమ్ రాజారెడ్డి,ప్రకృతి వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి,సుబహానిబీ ఐ సి ఆర్ పి లు, ముని లక్ష్మి,లక్ష్మీదేవి, జయలత,శివ పార్వతి రైతులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకమైన క్రీడా స్థలాన్ని ధ్వంసం చేయకండి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డులో దశాబ్దాల క్రితం టిఎన్ కుటుంబం పాత కాలేజీ గ్రౌండ్ లో క్రీడల నిమిత్తం బ్యాడ్మింటన్ కోర్ట్ ఏర్పాటు చేశారు. ఈ క్రీడా మైదానాన్ని ధ్వంసం చేసి అందు లో పౌర సరఫరాల గోడౌన్‌కు రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నాడు. ఈ విషయమై తంబళ్లపల్లెకు చెందిన యువత తీవ్రంగా స్పందించారు. గురువారం స్థానిక తహసిల్దార్ హరిప్రసాద్‌కు ఈ గ్రౌండ్‌కు ఘనమైన చరిత్ర ఉందని ఈ ప్రాంగణంలో ఎమ్మార్సీ, విద్యుత్ కార్యాలయం, స్థానిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు, ఐటిఐ విద్యార్థులకు ఆట స్థలంగా నిలిచిందని వినాయక చవితికి పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కేంద్ర బిందువు గా నిలిచిన ఈ గ్రౌండ్‌ను ధ్వంసం చేయొద్దని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ మణి, చంద్రశేఖర్, బాలకృష్ణ, రవి, రెడ్డి గణేష్ యూత్ సభ్యులు శంకర, జనార్ధన, శ్రీకాంత్, ప్రసాద్, నవీన్, సుజన్, తరుణ్, శేషు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్, షర్మిలమ్మ విజయం

## కార్మిక ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడం హర్షణీయం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె,మేజర్‌న్యూస్: ఇటీవల ఉద్యోగాల నుంచి తొలగించబడిన 4290 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని విశాఖ ఉక్కు కర్మాగారం యాజమాన్యం లిఖితపూర్వకంగా రాసివ్వడం హర్షణీయమని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ, షర్మిలమ్మ, కార్మిక విజయమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 48 గంటలలోపు తిరిగి విధుల్లోకి తీసుకోకుంటే నిరాహారదీక్ష చేస్తామని పిసిసి చీఫ్ షర్మిల ప్రకటించడం, కార్మికుల సమిష్టి పోరాటంతో యాజమాన్యం, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చాయన్నారు. అలాగే తిరుమలలో అపవిత్రత జరగలేదని టిడిపి ఇఓ శ్యామలరావు చెబుతున్నప్పటికీ, అపవిత్రత జరిగిందని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఎవరూ కరెక్ట్ అని తులసిరెడ్డి ప్రశ్నించారు. ఒకవేళ పవన్ కరెక్ట్ అయితే టిటిడి ఇఓ వైదొలగాలి.. అలాకాక ఇఓ కరెక్ట్ అయితే పవన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్న పరిరక్షణ కోసం అని పవన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ అంటే హిందూ ధర్మ పరిరక్షణ.. ఆ పవిత్ర కార్యక్రమాన్ని తన ఇంటి నుండే ప్రారంభించాలన్నారు. పవన్ హిందువు.. మరి కూతురేమో క్రిస్టియన్ అన్నారు. సనాతన ధర్మం గురించి సొంత కూతురిని ఒప్పించలేని పవన్, సమాజాన్ని ఎలా ఒప్పిస్తాడు? అని ప్రశ్నించారు. అంతేకాకుండా చంద్రబాబు ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేయడం సంతోషమే.. ఆ సాకుతో రాష్ట్రాన్ని చెత్త ఆంధ్ర ప్రదేశ్ చేయవద్దన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వినేదానికి బాగుంటాయి.. ఆచరణలోనే సమస్య ఉంటుందన్నారు. 110 రోజుల పాలనలో పారిశుధ్యం పడకేసిందన్నారు. మురికి నీరు రోడ్లపై సెలఏరుల్లా ప్రవహిస్తోందన్నారు. పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని విమర్శించారు. డయేరియా, డెంగ్యూ, మలేరియా ఎపిడెమిక్స్ వల్ల అనేక మంది చనిపోయారన్నారు.

# ప్రాణ ప్రదాత డాక్టర్ ఈసీకి ఘన నివాళులు

## ఘనంగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 4వ వర్ధంతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణము కచేరీ రోడ్ లోని శ్రీ వీర అంధుల ఆశ్రమం యందు ప్రాణ ప్రదాత డాక్టర్ ఈ. సి. గంగి రెడ్డి 4వ వర్ధ%శీ%తి గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా ముందుగా ఆయన చిత్రపటానికి డాక్టర్ ఈ.సి. దినేష్ రెడ్డి, వైసీపీ మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వర ప్రసాద్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసీపీ పట్టణ కన్వీనర్ గంగాధర రెడ్డిల చేతులమీదుగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైయస్ఆర్ ట్రేడ్ ఆటో యూనియన్ జనరల్ సెక్రటరీ గంగి రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అల్పాహారం అంధుల కు, అనాధలకు వారి చేతులమీదుగా అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు, రసూల్,కౌన్సిలర్ లు కిషోర్,కోడి రమణ, చంద్ర మౌళి, మెకానిక్ శేఖర్, సుభాష్,గంగిరెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, బబ్లు, సందీప్ రెడ్డి, శశాంక్ రెడ్డి, శేఖర్,దుర్గ,బాబా,ఆశ్రమం నిర్వాహకులు రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి

ముద్దనూరు, మేజర్‌న్యూస్ : రైతులు తమ పంటలకు సోకే తెగుళ్ళ పైన అవగాహనను కలిగి ఉండాలని ముదునూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని ఒంటిగారిపల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో సాగు చేసిన ప్రత్తి,ఉల్లి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు పెట్టుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు. అలాగే మోనో క్రోటో పాస్ 1.6 యమ్.యల్.ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని తెలిపారు.లార్విన్ అనే మందు 1.6 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

# అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు

## టిడిపి కుటిల యత్నాలను అడ్డుకుంటాం

## కొప్పర్తి పరిశ్రమలను తరలిస్తే యువత క్షమించదు

## రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష నేతల హెచ్చరిక



కడప సిటి, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడని, కొప్పర్తి పరిశ్రమలను తరలిస్తే యువత క్షమించదని, టిడిపి ప్రభుత్వం కుటిల యత్నాలను అడ్డుకుంటామని అఖిల పక్ష నేతలు హెచ్చరించారు గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి బూసిపాటి కిశోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు గత 14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాయలసీమను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు.సీమ ప్రజల సమస్యల పై నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడని నిప్పులు చెరిగారు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి రాష్ట్రంతో పాటు కడప జిల్లా అభివృద్ధి చెందాలని అనేక ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మించారని చెప్పారు ఇందులో భాగంగా 2019 లో తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాజీ ముఖ్యమంత్రి,తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అసలైన అభివృద్ధి ఏమిటో చేసి చూపించారని చెప్పారు ఇందులో భాగంగా కడప ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తమ పార్టీ ఎం పి లు, ఎమ్మెల్యేల సహకారం తో కొప్పర్తి లో ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేశారని చెప్పారు దీని ద్వారా వేలాది మంది యువతకు మేలు జరుగుతుందని చెప్పారు అయితే ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్య మంత్రి చంద్రబాబు ఇక్కడున్న స్కిల్ సెంటర్‌ను గుంటూరు జిల్లా మంగళగిరికి తరలించేందుకు దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నా డని మండిపడ్డారు ఇలాంటి నీచ నికృష్టపు చర్యలకు పూనుకుంటే చంద్రబాబు ను యువత క్షమించదన్నారు అనంతరం మాజీ డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా మాట్లాడుతూ యువత కోసం, భవిష్యత్తు తరాల బాగు కోసం తమ ప్రభుత్వం కొప్పర్తి కారిడార్ ను చేసిందని చెప్పారు అయితే కడప మీద, జిల్లా ప్రజలమీద కక్షతో ఇక్కడున్న పరిశ్రమలను, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రాన్ని తరలించేందుకు చంద్రబాబు కుట్ర పూరితంగా వ్యవహరి స్తున్నారని ధ్వజమెత్తారు టిడిపి ప్రభుత్వ దుష్ట, దుర్మార్గపు నైజం రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసన్నారు కొప్పర్తి పరిశ్రమలు తరలి పోకుండా రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర,జి చంద్ర శేఖర్,బి నారాయణ రెడ్డి లు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వ వికృత రాజకీయాలను ఎండగడుతూ, యువత భవిష్యత్తు తో ఆడుకొనే చంద్రబాబు పై యుద్ధాన్ని ప్రకటించాలని చెప్పారు ఇందులో విద్యార్థులను, అన్ని విద్యార్థి సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి తమ వంతు సహకా రం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు, బిఎస్పీ నాయకులు సగిలి గుర్రప్ప మాట్లాడుతూ కడప జిల్లాకు చంద్రబాబు అన్యాయం చేస్తుంటే టిడిపి ఎమ్మెల్యేలు నిద్ర పోతు న్నారా అని ప్రశ్నించారు, జిల్లా ప్రజల సంక్షేమం ,అభివృద్ధి కోసం తాము చేపట్టే ఉద్యమం లో టిడిపి ఎమ్మెల్యేలు కూడా కలిసి రావాలని హితవు పలికారు సభా అధ్యక్షుడు కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉద్యమానికి ప్రతి రాజకీయ పార్టీనాయకుడూ ఉద్యమ రథసారథులేనని అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వైసిపి నాయకులు ఎస్ బి అహ్మద్ భాషా,సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ ఏ సత్తార్, భాస్కర్, వినోద్ కుమార్,యానా దయ్య,సి ఆర్ వి ప్రసాద్,బందెల ఓబయ్య, షఫీ, ప్రజా సంఘాల నాయ కులు కార్యకర్తలు అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి విధించిన డెడ్లైన్‌కు దిగివచ్చిన వైజాగ్ స్టీల్ యాజమాన్యం

## పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్లో విధుల నుంచి తొలగించబడిన 4,290 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం జరిగిందని వారిని తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే 48 గంటల్లో కార్మికుల పక్షాన దీక్ష చేపడతామని ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి డెడ్లైన్ విధించడం జరిగిందని 48 గంటల లోపే తిరిగి ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని విశాఖ ఉక్కు కర్మాగారం యాజమాన్యం లిఖితపూర్వకంగా వ్రాసివ్వడం ఖచ్చితంగా కార్మిక సంఘాల, కాంగ్రెస్ పార్టీ వైయస్ షర్మిలా రెడ్డి విజయం అని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల పక్షాన పోరాడటంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పోరాట పటిమను వైయస్ షర్మిల రెడ్డి అందిపుచ్చుకున్నారని అన్నారు. విధుల నుంచి తొలగింపబడిన ఉద్యోగులను 48 గంటలలోపు తిరిగి విధుల్లోకి తీసుకుంటామని రాతపూర్వక హామీ ఇవ్వడం కార్మికుల సమిష్టి పోరాటానికి ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిలా రెడ్డి మద్దతు ప్రకటించడంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చాయ్ అని అన్నారు కూటమి ప్రభుత్వం నిజస్వరూపాన్ని ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ షర్మిల రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిహెచ్ఓ రాజ రాజేశ్వరి



చాపాడు, మేజర్‌న్యూస్ : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్ఓ రాజ రాజేశ్వరి తెలిపారు. ఈ కాలంలో దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని ఆల్లాడుపల్లె బిసి కాలనీలో లార్వా,ఫీవర్ సర్వేలు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లు విలేజ్ హెల్త్ క్లినిక్, సిహెచ్ఓ రాజ రాజేశ్వరి తెలి పారు.ఈ సందర్భంగా సిహెచ్ఓ రాజరాజేశ్వరి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు,లాంటివి వచ్చినప్పుడు నీటిని కాచుకొని చల్లార్చి తాగాలని, జ్వరం, తలనొప్పి,ఒళ్ళునొప్పులు వచ్చినప్పుడు, మన గ్రామంలో ఉండే విలేజ్ హెల్త్ క్లినిక్ వచ్చి పరీక్షలు చే యించుకొని చికి త్సలు పొందాల న్నారు. బి సి కా లనీలో లార్వా లను తొలగించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ కుమారి, ఆశా కార్యకర్త నర సమ్మ, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి ప్రజలు పాల్గొన్నారు.